క్లుప్తంగా

నోటు బుక్స్ అందజేత



నోటు బుక్స్ అందజేస్తున్న యువజన కాంగ్రెస్ నాయకుడు పడిగెల ప్రదీప్

భువనగిరి : పట్టణంలోని జాగృతి డిగ్రీ కళాశాలలో యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పడిగెల ప్రదీప్ ఆధ్వర్యంలో బుధవారం కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు బర్రె నరేందర్, గోపీరా జు, సిద్దిరాజు, దాసరి మధు, ఉపేందర్, మాధవ రెడ్డి, ఈశ్వర్‌రాజు, నర్సింగ్‌రావు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

పూడికతీత పనులు ప్రారంభం



పూడికతీత పనులు ప్రారంభిస్తున్న డీఈ కృష్ణారెడ్డి

చౌటుప్పల్ : మండల పరిధిలోని చిన్నకొండూరు గ్రామం వద్ద దివీస్ పరిశ్రమ సహకారంతో చేపట్టిన పిలాయిపల్లి కాలువ పూడికతీత పనులను బుధవారం నీటిపారుదలశాఖ డీఈ కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువ పూడికతీతతో రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో ఏఈ రాధ, దివీస్ ప్రతినిధులు గోపి, ఎస్.సాయికృష్ణ, బక్క శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు



నగర సంకీర్తనలో పాల్గొన్న భక్తులు

రామన్నపేట : మండలకేంద్రంతో పాటు సిరిపురం, ఇంద్రపాలనగరంలోని పలు దేవాలయాల్లో ధనుర్మాస ఉత్సవాలు కొనసాగుతున్నా యి. బుధవారం భక్తులు నగర సంకీర్తన నిర్వహించి భజన గీతాలు ఆలాపించారు. రామన్నపేటలో గోదాదేవిని పల్లకిలో ఊరేగించారు.

వణికిస్తున్న చలి



మండల కేంద్రంలో చలిమంట వేసుకుంటున్న చిన్నారులు, మహిళలు

మోటకొండూర్: మండలంలో చలి తీవ్రత రోజురోజుకూ పెరుగుతుంది. వాతావరణంలో మార్పులు చోటుచేసుకోవడంతో ఉదయం నుంచి రాత్రి వరకు చల్లటి గాలులు వీస్తున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. చలి తీవ్రం కావడంతో పిల్లలు, వృ ద్ధులు ఇబ్బందులకు గురవుతున్నారు. చలి నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు ఉన్ని దుస్తులను వినియోగిస్తున్నారు. ఆయా ప్రాంతాల్లోని దుకాణాల వద్ద స్వెటర్లను కొనుగోలు చేస్తున్నారు. గ్రామాల్లో మంటలు ఏర్పాటు చేసుకుని కొద్దిసేపు మంటల వద్ద జనాలు కూర్చుని చలి నుంచి రక్షణ పొందుతున్నారు.

జక్కిడి ప్రతాప్‌రెడ్డి వర్ధంతి

చౌటుప్పల్ : మండల పరిధిలోని పెద్దకొండూర్ గ్రామంలో సీపీఎం నాయకుడు జక్కిడి ప్రతాప్‌రెడ్డి వర్ధంతిని బుధవారం ఆ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్మారక స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గంగదేవి సైదులు, నాయకులు బూరుగు కృష్ణారెడ్డి, ఎండీ.పాషా, చీరిక సంజీవరెడ్డి, రాగీరు కిష్టయ్య, జక్కిడి రాంరెడ్డి, పాట్ల శ్రీను, సుదర్శన్, కొండె శ్రీశైలం, జక్కిడి కొండల్‌రెడ్డి, జేజేరెడ్డి, గోపాల్‌రెడ్డి, అంజిరెడ్డి, సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

పీఆర్‌జీటీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వేణుప్రసాద్



వేణుప్రసాద్‌ను సన్మానిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు

రాజాపేట : ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ గురుకుల టీచర్స్ అసోసియేషన్ (పీఆర్‌జీటీపీ) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు వేణుప్రసాద్ ఎన్నిక య్యారు. బుధవారం ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నర్సింహాచారి, ఉపాధ్యాయులు రాజు, రవీందర్‌రెడ్డి, అంజయ్య పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులకు వరం 'భీమలింగం'

- 30 ఏళ్లుగా అందుతున్న సాగునీరు
- చెరువులు, కుంటలు నిండడంతో పెరుగుతున్న భూగర్భజలాలు
- కాల్వను మరమ్మతు చేస్తే మరింత సాగు

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండల పరిధిలో సాగునీరు అందిస్తున్న భీమలింగం కాల్వ రైతులకు వరంగా మారింది. మండలంలోని పల్లెర్ల, లింగరాజుపల్లి, కూరెళ్ల, సర్వాపురం గ్రామాల రైతులకు భీమలింగం కాల్వ గత 30 సంవత్సరాలుగా రైతులకు సాగు నీటిని అందిస్తోంది. మండల పరిధిలో.. వెలువర్తి నుంచి మోత్కూరు మండలం పాలడుగు వరకు 23 కిలోమీటర్ల మేర ఈ కాల్వ ప్రవహిస్తుంది. ఆత్మకూరు(ఎం) మండల పరిధిలో లింగరాజుపల్లి, పల్లెర్ల, కూరెళ్ల కొంత భాగం, దుప్పెల్లి, సర్వాపురం గ్రామాలకు భీమలింగం కాల్వ ద్వారా సాగునీరు అందుతుంది. ఈ కాల్వ కింద సుమారు 720 మంది రైతులు ప్రయోజనం పొందుతున్నారు.

పెరుగుతున్న సాగు

భీమలింగం కాల్వ కింద సాగు విస్తీర్ణం ప్రతి ఏటా పెరుగుతుంది. కాల్వ కింద చెరువులు, కుంటలు నిండడంతో భూగర్భ జలాలు వృద్ధి చెందుతున్నాయి. పల్లెర్లలో 3,967 ఎకరాలు, కూరెళ్లలో 1,235ఎకరాలు, సర్వాపురంలో 720, లింగరాజుపల్లిలో 670 ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారు. రైతులు ధాన్యం అమ్ముకోడానికి వీలుగా కూరెళ్ల, పల్లెర్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈసారి కూరెళ్ల కేంద్రంలో 62 వేల బస్తాలు, పల్లెర్లలో 48వేల ధాన్యం బస్తాలను కొనుగోలు చేశారు. అయితే కాల్వలో గుర్రపు డెక్కాకు, గిరిష్ గడ్డితో పాటు కాల్వ వెడల్పు లేక సాగునీరు కింది వరకు సక్రమంగా పారడం లేదు. మూడు సంవత్సరాల నుంచి కాల్వకు ఎటువంటి మరమ్మతులు చేపట్టలేదు. ఫలితంగా ఈసారి ధాన్యం దిగుబడి చాలా వరకు తగ్గింది. ఇటీవల కాల్వ మరమ్మతుల కోసం రూ. 4కోట్లు మంజూరయ్యాయి. ఇంతవరకు పనులు చేపట్టలేదు. అందులో రూ.కోటి వరకు మాత్రమే పనులు అయినట్లు తెలిసింది. కాల్వ మరమ్మతులు చేస్తే సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉందని రైతులు పేర్కొంటున్నారు.



పల్లెర్ల - కూరెళ్ల గ్రామాల మధ్య ప్రవహిస్తున్న భీమలింగం కాల్వ



భీమలింగం కాల్వ కింద సాగవుతున్న పొలాలు

భీమలింగం మీదే ఆధారం



లింగరాజుపల్లిలో 90శాతం రైతులు భీమలింగం సాగునీటి జలాల మీదే ఆధారం పడుతున్నాం. మంచి దిగుబడి వస్తుంది. భీమలింగం మాకు వరం. నాకున్న 15ఎకరాల్లో మొత్తం వరి సాగు చేస్తున్నా.

– తుమ్మల శ్రీనివాసరెడ్డి, రైతు, లింగరాజుపల్లి

కాల్వను వెడల్పు చేయాలి



భీమలింగం కాలవ్వను వెడల్పు చేయాలి. వెడల్పు లేకపోవడంతో కింద స్థాయి వరకు సాగునీరు సరఫరా కావడం లేదు. దీంతో చివరన ఉన్న రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కాల్వ గోడలకు సీసీ చేయాలి.

– సోలిపురం లింగారెడ్డి, రైతు, పల్లెర్ల

ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం



పల్లెర్ల క్లస్టర్ పరిధిలో భీమలింగం కాల్వ కింద వరి సాగు అధికంగా చేస్తున్నారు. ఇందుకు రైతులకు అందుబాటులో ఉండి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. ప్రతి మంగళ, శుక్రవారాల్లో రైతు వేదికలో అవగాహన సమావేశాలు నిర్వహిస్తున్నాం. డీఏపీ బదులుగా పీఎస్‌బీ (భాస్వరాన్ని కరిగించే జీవన ఎరువు) వాడాలని చెబుతున్నాం. వెదజల్లే పద్ధతిపై అవగాహన కల్పిస్తున్నాం.

– సరిత, ఏఈఓ, పల్లెర్ల క్లస్టర్

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ధర్నా



ధర్నా చేస్తున్న హన్మాపురం గ్రామస్తులు

భువనగిరి రూరల్ : మండలంలోని హన్మాపురం గ్రామంలో ఖాళీగా 76 ఎకరాల భూమిలో పేదలకు ఇళ్ల స్థలాలను ఇవ్వాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన పలువురు బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు పాల్గొని మాట్లాడారు. గ్రామంలోని సర్వే నంబర్ 28లో 76 ఎకరాలు ప్రభుత్వ రికార్డులో ఖాళీగా ఉన్నట్లు ఉందని ఆ భూమిలో గ్రామంలోని పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. భూమిని అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పట్టాలిచ్చి రూ.6లక్షలు గృహ నిర్మాణానికి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. గ్రామస్తుడు నాగపురి యాదగిరి అధ్యక్షతన జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు దాసరి లక్ష్మయ్య, పాలకూరి ప్రవీణ్ నాయుడు, దుర్గాప్రసాద్, రాపాక బాలమ్మ, జంగాల వెంకటమ్మ, రంగ జంగమ్మ, రంగ స్వామి, చిలుకల సత్తి, ముదుగుల పెంటయ్య, వుప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ప్రయాణంలో మార్పులు చేయాలని వినతి

చౌటుప్పల్ : ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం విషయంలో మార్పులు చేయాలని కోరుతూ ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో శివకుమార్, వినోద్, స్వామి, సాయికుమార్, నరేందర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

టెట్ నిర్వహించాలి

చౌటుప్పల్ : రాష్ట్ర ప్రభుత్వం టెట్ పరీక్ష నిర్వహించాలని మండల కేంద్రానికి చెందిన పలువురు బీఎడ్, డీఎడ్ విద్యార్థులు బుధవారం హైదరాబాద్ లోని సెక్రటేరియట్‌లో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశంను కలిసి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసినవారిలో మహేష్, హరీష్, సురేష్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఒగ్గు కళాకారులు

బొమ్మలరామారం : మండలంలోని మర్యాల గ్రామంలో ఒగ్గు కళాకారులు సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కూకుట్ల రమేష్, సంఘం మండల అధ్యక్షుడు రామస్వామి, ఉపాధ్యక్షుడు బురకల కృష్ణ, చీర ఈదయ్య, నగేష్, శ్యామ్ కుమార్ బాబు, బాలకృష్ణ, ఉలిపే రామస్వామి, అంజనేయులు,అశోక్, సుధాకర్ పాల్గొన్నారు.

దివీస్ పరిశ్రమ సేవలు అభినందనీయం



విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ కొర్పూరి సైదులు

చౌటుప్పల్ : విద్యారంగ అభివృద్ధికి దివీస్ పరిశ్రమ అందిస్తున్న సేవలు అభినందనీయమని సర్పంచ్ కొర్పూరి సైదులు అన్నారు. మండలంలోని జైకేసారం గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. అదే విధంగా విద్యార్థులకు షూ, పాదరక్షలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యుడు డాక్టర్ సికిలంమెట్ల జయంత్‌కుమార్, దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, దివీస్ పరిశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డికి ఘన నివాళి



భువనగిరిటౌన్ : ప్రతీక్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



రామన్నపేట : పండ్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి వర్ధంతిని బుధవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక ప్రిన్స్ చౌరస్తా వద్ద ప్రతీక్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గంగాదేవి బాలరాజు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎనగండ్ల సుధాకర్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు గుమ్మిడేల్లి రమేష్, సిరికొండ శివకుమార్, జిట్ట మల్లారెడ్డి, అన్నపు గణేష్, బింగి భిక్షపతి పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలో రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తనయుడు కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి వర్ధంతిని బుధవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆస్పత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ జమీరొద్దీన్, ఎంపీటీసీ ఎండీ రెహాన్ నాయకులు జెల్ల వెంకటేశం, గోదాసు పృథ్వీరాజ్, వనం చంద్రశేఖర్, సాల్వేరు లింగం, ఎ.మధుబాబు, క్రాంతి, మహబూబ్‌అలీ, నాజర్, అక్రం, మేడి శంకరయ్య, కొత్తపల్లి అబ్రహంకుమార్, కేశవదాసు వెంకటేశం, ఎం.సందీప్, కరీం, ప్రవీణ్, ప్రసాద్,రమేష్, రవి, మహేష్, అజార్, గోవర్ధన్, రిజ్వాన్, సాయి అనిల్, ఉదయ్, గోపాల్ పాల్గొన్నారు.

సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి



మాట్లాడుతున్న చెక్క వెంకటేష్

ఆలేరురూరల్ : ఈ నెల 26న సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని.. అన్ని గ్రామాల్లో పార్టీ జెండా ఎగురవేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఆ పార్టీ మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీపీఐని బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. జనవరి 1న రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఆరుట్ల కమలాదేవి వర్ధంతిని నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు చౌడబోయిన కనకయ్య, శ్రీనువాసరాజు, పరుశరాములు, స్వామి, మాటూరి జానమ్మ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ'ఏ'ల హక్కుల పరిరక్షణ సమితి ఉపాధ్యక్షుడిగా నర్సయ్య

అడ్డగూడూరు : హైదరాబాద్‌లోని బీసీ భవన్‌లో బుధవారం జరిగిన బీ సీ(ఏ) 56 కులాల హక్కుల పరిరక్షణ సమితి సమావేశంలో మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ గ్రామానికి చెందిన అక్కినపల్లి నర్సయ్యను బీసీ సాధికారత తెలంగాణ హక్కుల పరిక్షరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం కుమారస్వామి, రమేష్, విజయకుమార్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలి


మర్రిగూడ: మండలంలోని యరగండ్లపల్లి గ్రామంలో అక్రమ నిర్మాణాలను తక్షణమే నిలిపివేయాలని ఆ గ్రామస్తులు బుధవారం డిప్యూటీ తహసీల్దార్ తారకరామన్‌ను కోరారు. యరగండ్లపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 724, 725లలో ప్రభుత్వం 9.30 ఎకరాలు కొనుగోలు చేసి 196 ప్లాట్లు చేసి 94 మంది నిరుపేదలకు పట్టాలు అందించింది. మిగిలిన ప్లాట్లు అలాగే ఉండిపోయాయి. వాటిలో పలువురు అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని వివరించారు. ఈ విషయాన్ని తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లి అర్హులకు న్యాయం చేస్తామని డిప్యూటీ తహసీల్దార్ తెలిపారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

అడ్డగూడూరు : మండల పరిధిలోని చౌల్లరామారం గ్రామంలోని ప్రేయర్ పవర్ చర్చ్‌లో పాస్టర్ బాకి సుధీర్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పేదప్రజలకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్‌ను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బద్రర్ శ్యామ్ , అబ్రహం ,పాస్టర్ జయరాజ్ పాస్టర్ రమేష్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 65 మందికి మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గుత్త ఉమాదేవి, జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దోడ యాదిరెడ్డి, ప్రజాప్రతినిధులు గణేష్, గాలయ్య, సునిత, మాదయ్య, శైలజ, జంగయ్య, రాములమ్మ పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించాలి



భువనగిరి టౌన్ : సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ అంజిరెడ్డి



మోటకొండూర్ : బీఎల్‌ఓలకు శిక్షణ ఇస్తున్న చిత్తరంజన్

భువనగిరిటౌన్ : ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించాలని తహసీల్దార్ అంజిరెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 ఓటరు నమోదుపై బూత్ లెవల్ అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 20 నుంచి జనవరి 5, 2024 వరకు ప్రీ రివిజన్ ఆక్టివిటీస్ చేయాలన్నారు. జనవరి 6న డ్రాఫ్ట్ లిస్ట్ ప్రచురణ, జనవరి 6 నుంచి 22 వరకు అభ్యంతరాలు స్వీకరిచాలన్నారు. 18 ఏళ్లు ని ండిన యువ ఓటర్లు ఫామ్ 6 ద్వారా ఓటు నమోదు చేసుకునే విధంగా ప్రచారం నిర్వహించాలన్నా రు. ఫిబ్రవరి 8న తుది జాబితా ప్రచురించబడుతుందని, దీనికి ముందు ఫామ్–7, 8 ద్వారా మార్పు లు, చేర్పులు చేయాలన్నారు. అనంతరం ఫైనల్ జాబితాను ఫిబ్రవరి 8న ఉంటుందని అప్పటి వరకు ఓటరు లిస్టులో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలన్నారు. సమావేశంలో ఎన్నికల రిసోర్స్ పర్సన్లు, బీఎల్‌ఓలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు నమోదు చేసుకోవాలి

ఆత్మకూరు(ఎం): అర్హులైన ప్రతిఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని తహసీల్దార్ జాల కుమారీ అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు కీలకమన్నారు. ఓటరు లిస్టులో పేర్ల మార్పులు, చేర్పులకు అవకాశం ఉందన్నారు. మొబైల్ నంబర్ అప్డేట్ కోసం ఫారం–8 ద్వార దరఖాస్తు చేసుకోవాలన్నారు. సమావేశంలో డి ప్యూటీ తహసీల్దార్ షఫీయోద్దీన్, సీనియర్ అసిస్టెంట్ పాండు, ఆర్ఐ యాదగిరి పాల్గొన్నారు.

ఓటరు లిస్టును తప్పులు లేకుండా రూపొందించాలి

మోటకొండూర్: ఓటరు లిస్టును ఎలాంటి తప్పులు లేకుండా రూపొందించాలని తహసీల్దార్ శాంతిలాల్ అన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో బుధవారం బీఎల్‌ఓలకు ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులకు ఆయన హాజరై మాట్లాడారు. 18 సంవ త్సరాలు నిండిన ప్రతీ ఒక్కరిని ఓటరు నమోదు చేయించాలన్నారు. జిల్లా మాస్టర్ ట్రినర్స్ బద్దం సంజీవరెడ్డి, చిత్తరంజన్‌ల ఆధ్వర్యంలో ఓటరు నమోదుపై బీఎల్‌ఓలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నయాబ్ తహసీల్దార్ మాలోత్ సురేష్, ఆర్ఐలు దరావత్ నరేష్, విజయ రామారావు, సీనియర్ అసిస్టెంట్ ప్రదీప్, హరిబాబు, సైదులు, శ్రీకాంత్, సంతోష, జగన్, రమేష్, వెంకటేష్, మల్లేష్, రాజు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి పల్లివేట ఉత్సవం



భువనగిరి : పల్లివేట ఉత్సవంలో పాల్గొన్న అయ్యప్ప మాలధారులు



మోత్కూరు : పడిపూజలో పాల్గొన్న అయ్యప్ప మాలధారులు, భక్తులు

భువనగిరి : పట్టణంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో నరేందర్ శర్మ పర్యవేక్షణలో పల్లి వేట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం గణపతి హోమం, నవాభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్థానిక యాదాద్రి రైస్ మిల్ ఆవరణలో పల్లివేట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశం, అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కార్యదర్శి దిడ్డి సత్యం, కోశాధికారి శ్యాంఘటాని, మాజీ చైర్మన్ రాములు, ప్రభాకర్, రవి, వినోద్, ఉపేష్, సుధాకర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

మోత్కూరు : మండలంలోని ముశిపట్ల గ్రామంలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి గుట్ట పైన గల అయ్యప్ప స్వామి ఆలయంలో పడి పూజ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్పమాలధారులకు, భక్తులకు అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పైళ్ల విజయనర్సిరెడ్డి, కుటుంబ సభ్యులు రోహిణి, రోహిత్‌రెడ్డి, గురుస్వాములు ప్రదీప్‌శర్మ, రామలింగం, మధు, విజయ్, శేఖర్, నర్సింహ, తండ సత్తయ్య, దశరథ, వీరస్వామి పాల్గొన్నారు.



భువనగిరి : పూజలు చేస్తున్న మాలధారులు

అయ్యప్ప మాలధారులకు అన్నదానం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్పస్వామి, శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయాల్లో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప మాలధారులకు డాక్టర్ వీరన్న-విజయలక్ష్మి, డాకల్ హేమంత్-అమరావతి దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆలయ కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకే సైన్స్ ఫేర్



విజ్ఞాన ప్రదర్శనలను తిలకిస్తున్న జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు

మోటకొండూర్: విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు సైన్స్ ఫేర్ ఉపయోగపడుతుందని జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, మిడాస్ విద్యా సంస్థల చైర్మన్ తీగల జయలక్ష్మి అన్నారు. మండలంలోని ముత్తిరెడ్డిగూడెం లోని మానస విద్యామందిర్(మిడాస్)లో నిర్వహించిన సైన్స్ ఫేర్‌ను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆడెపు విజయ స్వామి, నిమ్మ శేఖర్‌రెడ్డి, రమేష్, లక్ష్మణ్, ఎండీ బురాన్, ప్రియాంక, జోసఫ్ పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బస్సు సర్వీస్‌ను పునరుద్ధరించాలని వినతి

రామన్నపేట : వేములకొండ నుంచి హైదరాబాద్ వరకు గతంలో నడిచిన ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను పునరుద్ధరించాలని వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, సర్పంచ్‌లు ముత్యాల సుజాత, ఉప్పు ప్రకాష్ కోరారు. బుధవారం బస్సును పునరుద్ధరించాలని కోరుతూ నార్కట్‌పల్లి డిపో మేనేజర్ వెంకటమ్మ, సూపర్‌వైజర్ నర్సింహాలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి బస్సు రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

నర్సింహకు సన్మానం

సంస్థాన్ నారాయణపురం: ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందిన మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల భౌతిక శాస్త్రం ఆధ్యాపకుడు నర్సింహను బుధవారం ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఆశీర్వాదం సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌కు చేరుకున్న సైకిల్ యాత్ర

చౌటుప్పల్ : సైకిల్‌పై శభరిమల యాత్రకు భయలుదేరిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపురం జిల్లా రాయదుర్గం గ్రామానికి చెందిన అయ్యప్ప మాలధారుడు మటం శివకుమార్ మంగళవారం రాత్రి చౌటుప్పల్‌కు చేరుకున్నాడు. ఆయనకు స్థానిక అయ్యప్ప మాలధారులు ఘన స్వాగతం పలికారు. బుధవారం పట్టణ కేంద్రంలోని అమ్మ నాన్న అనాధాశ్రమాన్ని సందర్శించి రూ.10వేల విరాళం అందజేశారు. అనంతరం యాత్రకు బయలుదేరిన ఆయనకు మాలదారులు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారులు చెవగోని మహేష్, చెవ్వోజు మల్లేష్, మారగోని గణేష్, కళ్లెం నాగరాజు, బత్తుల మల్లేష్, వంగూరి శ్రీను, మేకల అనిల్, సుల్తాన్ రాజు, చెవగోని గణేష్, మార్గం శేఖర్, ప్రసాద్ పాల్గొన్నారు.

24న జాతీయ వినియోగదారుల దినోత్సవం

మోత్కూరు : ఈ నెల 24న మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం పట్టణ అధ్యక్షులు గుమ్మడెల్లి పరశురాములు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతిఒక్కరూ హాజరుకావాలన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న వెంకటేశం

మర్రిగూడ: ఉపాధ్యాయుల సమస్యలను నూతన ప్రభుత్వం పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం కోరారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంజేఆర్ బీఈడీ కళాశాలలో సంఘం జిల్లా కార్యదర్శి కాసిరెడ్డి కృష్ణారెడ్డి, గ్యార నరసింహ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. అనంతరం టీఎస్ యూటీఎఫ్ మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా పి.పరమేశ్వరి, ప్రధాన కార్యదర్శిగా ఎం.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా ఎన్.శ్రీనివాస్‌రావు, పి.స్వప్న, కోశాధికారిగా బి.యాదయ్య, జిల్లా ప్రతినిధులుగా కె.జనార్దన్, పి.వాసుదేవరావు, డి.సుందరయ్య, దీవంత, మీనాకుమారి, విజయలక్ష్మీ, ఉపేందర్, రామకృష్ణలు ఎన్నికయ్యారు.